క్లుప్తంగా

పురాతన నాణేల ప్రదర్శన



పురాతన నాణేలను తిలకిస్తున్న విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని పద్మశాలి భవన్‌లో శనివారం పురాతన నాణేలు, నోట్ల ప్రదర్శన, విభిన్న కళా ప్రదర్శనలను నిర్వహించారు. గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు హోల్డర్ పెండెం కృష్ణకుమార్ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణకుమార్ మాట్లాడుతూ తాను రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తానని, మొదటగా సూర్యాపేటలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎస్‌ఏ హమీద్‌ఖాన్, ఎం.గోపాలకిషన్, డాక్టర్ గోవర్ధన్, పెండెం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం ఇవ్వాలి



సూర్యతండాలో ఎండిన పొలం వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

తుంగతుర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీళ్లు ఇవ్వకపోవడంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయని, ఎండిన పంట పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. శనివారం సూర్యతండ వద్ద ఎండిన పంటలను పరిశీలించి రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో చెరువులు నిండి అలుగులు పోసే పరిస్థితి ఉంటే నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చెరువులన్నీ నీళ్లు లేక వెల, వెల పోతున్నాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాకావత్ యాకూనాయక్, మాన్‌సింగ్, శ్రీను నాయక్, మంగునాయక్, భిక్షంనాయక్, యాదగిరి, బద్దు, మహిళా రైతులు పాల్గొన్నారు.

మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



దప్పుల ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు

తిరుమలగిరి : తెలంగాణలో మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఏబీసీడీగా వర్గీకరించాలని ఎంఎస్‌పీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమయ్య డిమాండ్ చేశారు. శనివారం తిరుమలగిరిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దప్పుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర మంత్రి వర్గంలో ఇద్దరు మాదిగ ఎమ్మెల్యేలకు చోటు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగట్టు మల్లయ్య, కడెం లింగయ్య, జేరిపోతుల యాదగిరి, కందుకూరి శ్రీను, అంజయ్య, ప్రవీణ్, శ్రీనివాస్, వేముల వెంకన్న, సురేష్, కందుకూరి రవి, శ్రీకాంత్, సోమయ్య, మహేష్, నిహారికా, మల్లయ్య, యాదగిరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా గోపగాని పెద్ద వెంకన్న

ఆత్మకూర్(ఎస్) : సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీలో బొప్పారం గ్రామానికి చెందిన గోపగాని పెద్ద వెంకన్న, నెమ్మికల్లు గ్రామానికి చెందిన పచ్చిపాల వెంకన్న డైరెక్టర్లుగా ఎంపికయ్యారు. వీరు మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్నందుకు వీరికి డైరెక్టర్లుగా అవకాశం దక్కింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన దామోదర్ రెడ్డి, వేణారెడ్డి, సర్వోత్తమ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

రూ.1,00,116 విరాళం

అర్వపల్లి : కోడూరులో పునర్నిర్మిస్తున్న శ్రీశంభులింగేశ్వరస్వామి ఆలయానికి హైదరాబాద్‌కు చెందిన పైళ్ల శశిధర్‌రెడ్డి తన వంతుగా శనివారం రూ.1,00,116 విరాళం అందించారు. కార్యక్రమంలో సామ అభిషేక్‌రెడ్డికి, మారోజు బ్రహ్మచారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

దాతలు సహకరించాలి

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని పర్సాయపల్లి జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం జి. గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన 6వ వార్డు మాజీ సభ్యురాలు కుంభం శశిరేఖలింగయ్య గతంలో పాఠశాలకు ఇచ్చిన హామీ మేరకు శనివారం పది కుర్చీలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్‌పర్సన్ కుంభం అండాలుసోమయ్య, ఉపాధ్యాయులు కె. ఎబెల్ శశికుమార్, కాల్‌రాం, లక్ష్మీనారాయణ, గౌతమి, సురేష్, సుభాషిణి, వై. సుధాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకుడు కుంభం ప్రవీణ్, పుప్పాల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



కుర్చీలు బహూకరిస్తున్న దాత

‘లయోలా’ స్కూల్ 50 ఏళ్ల వేడుక

- తరలివచ్చిన పూర్వ విద్యార్థులు
- ముఖ్య అతిథిగా హాజరైన జగదీష్ రెడ్డి



జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట మండలం గాంధీనగర్ సమీపంలోని లయోలా పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో 1975 నుంచి 2024 వరకు ఆ పాఠశాలలో చదివిన దాదాపు 3వేల మంది పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకొని గత జ్ఞాపకాలతో ఆనందంగా గడిపారు.

యాభై ఏళ్లుగా విద్యాబోధన అద్భుతం..

యాభై ఏళ్లుగా లయోలా పాఠశాలను నిర్వహిస్తూ నాణ్యమైన విద్యను అందించడం అద్భుతమైన విషయమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం లయోలా స్కూల్‌లో నిర్వహించిన గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయోలా పాఠశాలలో చదివిన చిన్ననాటి మిత్రులు అందరూ కలుసుకొని ఒకరినొకరు పలకరించుకోవడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని తెలిపారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలను ఘనంగా సన్మానించారు. అలాగే ఆయా బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులు తమ గురువులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయోలా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ లూయి దాస్, ప్రిన్సిపాల్ ఫాదర్ సునీల్, కోర్ కమిటీ ప్రెసిడెంట్ ఆకారపు రమేష్, వైస్ ప్రెసిడెంట్ పుట్ట కిషోర్, సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ పారిశ్రామికవేత్త చలసాని శ్రీనివాసరావు, రాచర్ల కమలాకర్, లయోలా పాఠశాల గోల్డెన్ జూబ్లీ కోర్ కమిటీ నాయకులు ఎం. జావీర్ అమల్, జి.కృపారావు, పి.ఆనంద, రావు వెంకట్ రెడ్డి, బానోతు శ్రీధర్, ఎస్. శంకర్, వి.సైదిరెడ్డి, బి. పురుషోత్తం రెడ్డి, గుర్రం సత్యనారాయణ రెడ్డి, దేవరశెట్టి జనార్దన్, సైదిరెడ్డి, మద్ది శ్రీనివాస్ యాదవ్, బూర శేఖర్, శ్రీధర్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎందరో విద్యార్థులకు బోధించాను



లయోలా స్కూల్‌లో 1976 నుంచి ఎంతో మంది విద్యార్థులకు పాఠాలు చెప్పాను. ఇప్పుడు నేను చదువు నేర్పిన విద్యార్థులు ఎందరో ఉన్నత స్థానాల్లో ఉన్నారు. వేడుకల సందర్భంగా వారంతా కళ్లెదుట కనపడటంతో ఎంతో సంతోషం కలిగింది. వారందరూ నన్ను ఆప్యాయంగా పలకరించారు. సరదాగా గడిపారు.

– రాజారావు, రిటైర్డ్ టీచర్

చాలా ఆనందంగా ఉంది



1989–90లో లయోలా పాఠశాలలో పదో తరగతి పూర్తి చేశాను. ప్రస్తుతం హైదరాబాద్‌లో సెటిల య్యాను. పాఠశాలలో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు చేస్తున్నారని సమాచారం ఇవ్వడంతో వచ్చాను. ఇక్కడకు వచ్చాక 6 నుంచి 10వ తరగతి వరకు చదువుకున్న మా స్నేహితులు కలిశారు. వీరంతా ఒకేసారి కలవడంతో ఎంతో ఆనందమేసింది.

– రాఘవరెడ్డి, పూర్వ విద్యార్థి

చిన్ననాటి స్నేహితులను కలుసుకున్నాం



లయోలా పాఠశాలలో 1981లో చదివాను. 6 నుంచి 10వ తరగతి వరకు ఇక్కడే హాస్టల్‌లో ఉండి చదివాను. నాతోపాటు చదువుకున్న స్నేహితులు చాలా మంది చాలా ఏళ్ల తర్వాత కలుసుకోవడం ఎంతో హ్యాపీగా ఉంది. మేమంతా ఒకరినొకరం ఆప్యాయంగా పలకరించుకున్నాం. రోజంతా ఆనందంగా గడిపాము.

– వినోద్ బాల, సినీ నటుడు

మహిళా పోరాటాలను కొనసాగిద్దాం



సూర్యాపేటటౌన్ : మాట్లాడుతున్న అధ్యాపక జ్వాల సహ సంపాదకురాలు కళావతి

సూర్యాపేటటౌన్ : హక్కుల కోసం మహిళా పోరాటాలను కొనసాగిద్దామని అధ్యాపక జ్వాల సహ సంపాదకురాలు జి.కళావతి అన్నారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని నం.2 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సమావేశానికి డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు జాజుల రమణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ సమావేశంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పబ్బతి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొచ్చర్ల వేణు, సీహెచ్ వెంకటేశ్వర్లు, దశరథ రామారావు, ఆర్.లింగయ్య పాల్గొన్నారు.

హక్కుల కోసం ఉద్యమాలు చేయాలి

సూర్యాపేట : హక్కుల కోసం మహిళలు ఉద్యమాల్లో పాల్గొనాలని తెలంగాణ మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవనంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు అనంతుల మల్లేశ్వరి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఉస్తేల సృజన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. దేశగాని హేమలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అనంతుల మల్లేశ్వరి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోటమ్మ, దేవర మల్లేశ్వరి, ఐలాపురం లక్ష్మి, పొదిలి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళల హక్కుల పరిరక్షణకు పోరాడాలి

నాగారం : మహిళల హక్కుల పరిరక్షణకు పోరాడాలని పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు బయ్యం జయలక్ష్మి అన్నారు. శనివారం మహిళా శ్రామిక పోరాట దినోత్సవం సందర్భంగా డి.కొత్తపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రపంచ అందాల పోటీలను హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించడాన్ని పీఓడబ్ల్యూ వ్యతిరేకిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, పీఓడబ్ల్యూ సభ్యులు లింగాల పార్వతమ్మ, సోమక్క, లక్ష్మి, హిందూ శైలజ, సైదమ్మ, ఉప్పమ్మ, ఎల్లమ్మ, మల్లమ్మ పాల్గొన్నారు.

నూతనకల్ : మహిళలు సమానత్వం కోసం పోరాడాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు పూలన్ అన్నారు. శనివారం చిల్పకుంట్లలో అంతర్జాతీయ శ్రామిక పోరాట దినం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, కునుకుంట్ల సైదులు, కూసు జయసుధ, పులుసు సుజాత తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట : మాట్లాడుతున్న తెలంగాణ మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన



నాగారం : డి.కొత్తపల్లిలో మాట్లాడుతున్న పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి



సూర్యాపేట టౌన్ : కేక్ కట్ చేస్తున్న మహిళా పోలీసులు, పాల్గొన్న ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, తదితరులు

సూర్యాపేట టౌన్: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో మహిళా పోలీస్ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ జనార్దన్‌రెడ్డి, డీఎస్పీ నరసింహాచారి, ఆర్‌ఐలు నారాయణ రాజు, నరసింహ, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్కెట్ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతినరేష్, మున్సిపాలిటీ మాజీ మహిళా కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎల్సోజు నరేష్, జమ్మిలాల్, పేరాల వీరేష్, సుంకరి జనార్దన్, కందుకూరి లక్ష్మయ్య, రాముగౌడ్ పాల్గొన్నారు.



తిరుమలగిరి : మహిళా ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సామేల్

మహిళా సాధికారతకు పెద్దపీట

భానుపురి : మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో వివిధ హోదాలో పనిచేసిన మహిళా నాయకులను సన్మానించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, పోతు భాస్కర్, కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధకిషన్‌రావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు అంజద్‌అలీ, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బైరు శైలేందర్, వేములకొండ పద్మ, నిఖిలదిలీప్‌రెడ్డి, దివ్య, శ్రావ్యారెడ్డి, రేణుకరాజేందర్, రాధికరమేష్ పాల్గొన్నారు.



భానుపురి : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళలను సన్మానిస్తున్న సర్వోత్తమ్ రెడ్డి, తదితరులు

తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌కు సన్మానం

తిరుమలగిరి : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎల్సోజు చామంతినరేష్‌ను తిరుమలగిరి మండల నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కందుకూరి సోమయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

కొప్పుల వేణారెడ్డికి సన్మానం..

మద్దిరాల : సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ కొప్పుల వేణారెడ్డిని చందుపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారం సూర్యాపేటలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పచ్చిపాల సుమతీ వెంకన్న, ఏలేటి నారాయణరెడ్డి, నాగిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ముత్తయ్య, లింగయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

జోన ఫౌండేషన్ సేవలు అభినందనీయం

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కోర్టుల ఆవరణలో నిర్వహిస్తున్న మెగా లోక్ అదాలత్ సందర్భంగా శనివారం జోన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కక్షిదారులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ శ్యాం శ్రీ, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి ప్రారంభించి మాట్లాడారు. లోక్ అదాలత్‌లో తమ కేసులను పరిష్కరించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి కక్షిదారులు వస్తుంటారని, వారి సౌకర్యార్థం అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా జోన ఫౌండేషన్ నిర్వాహకులు గండూరి ప్రవళిక ప్రకాష్‌ను అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఫర్విన్ కౌసర్, జూనియర్ సివిల్ జడ్జి రజిత గోపు, అపూర్వ రవళి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రమణ, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నూకల సుదర్శన్ రెడ్డి, మల్లయ్య, సత్యనారాయణ పిళ్లై, నాయిని రామమనోహర్ రావు, వల్దాస్ జానీ (జే), చింతలపాటి చిన్న శ్రీరాములు, యాతాకుల రాజయ్య, ఎర్ర వీరస్వామి పాల్గొన్నారు.



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న న్యాయమూర్తులు

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



సూర్యాపేట : మహిళలను సన్మానిస్తున్న జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు



సూర్యాపేట : బ్యూటీ పార్లర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు సన్మానం..



తుంగతుర్తి : మహిళలను సన్మానిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు



తిరుమలగిరి : వ్యవసాయ మార్కెట్ యార్డులో మహిళలకు సన్మానం..



సూర్యాపేట : పోచంపల్లి బ్యాంక్ ఆధ్వర్యంలో మహిళను సన్మానిస్తున్న బ్యాంకు మేనేజర్ కిషన్



భానుపురి : ఆర్టీసీ డిపో ఆవరణలో మహిళలను సన్మానిస్తున్న సుంకరి శ్రీనివాస్, తదితరులు



మద్దిరాల పోలీస్ స్టేషన్‌లో స్వీపర్ వీరమ్మను సన్మానిస్తున్న ఎస్‌ఐ వీరన్న, పోలీస్ సిబ్బంది



అర్వపల్లి : వేల్పుచర్లలో మహిళా సిబ్బందిని సన్మానిస్తున్న ఎంపీడీఓ గోపి, తదితరులు



ఆత్మకూర్(ఎస్) : ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వత్సవాయి లలితను సన్మానిస్తున్న మహిళలు



నాగారం పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్స్‌ను సన్మానిస్తున్న ఎస్‌ఐ, సిబ్బంది



తుంగతుర్తి : మాజీ ఎంపీపీ గుండగాని కవితను సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



అర్వపల్లి పీహెచ్‌సీలో మహిళా సిబ్బందిని సన్మానిస్తున్న డాక్టర్, ఉద్యోగులు



అర్వపల్లి : కొమ్మాలలో కేక్‌కట్ చేస్తున్న వివిధ శాఖల మహిళా సిబ్బంది

జాజిరెడ్డిగూడెం పాఠశాల వార్షికోత్సవం



వేడుకకు హాజరైన ఎంఈఓ, ఎస్‌ఐ, అధికారులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల 91వ వార్షికోత్సవాన్ని శుక్రవారం రాత్రి కనులపండువగా నిర్వహించారు. ఈ వేడుకలను ఎంఈఓ బి. బాలునాయక్, ఎస్‌ఐ సీహెచ్. బాలకృష్ణ, మండల నోడల్ అధికారి కుంభం ప్రభాకర్, పాఠశాల చైర్‌పర్సన్ కుంభం వెంకటరమణ, హెచ్‌ఎం ఇందిర ప్రారంభించారు. అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నర్సింగ లింగమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు నర్సింగ నరేష్, నర్సింగ హరీష్‌లు సాంస్కృతిక పదర్శనలు ఇచ్చిన విద్యార్థులందరికీ షీల్డ్‌లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీహెచ్. వెంకటేశ్వర్లు, సీహెచ్. నాగరాజు, బి. యాదగిరి, జి. మంజుల, ఆర్. నాగరాజు, బి. రమేష్, ఎస్. సుధాకర్, సుతారపు వెంకటనారాయణ, దబ్బేటి యాదగిరి, పగిళ్ల సైదులు, వెంకటేశ్వర్లు, సుగుణ, నాగరాజు, సైదులు, రమేష్, కొమిరెల్లి, పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, నర్సింగ వెంకటేశ్వర్లు, బింగి కృష్ణమూర్తి, యాదగిరి, గణేష్, నరేష్, శేఖర్, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు. మద్యం వద్దు.. ఆరోగ్యమే ముద్దు అంటూ మద్దిరాల మండలం గోరెంట్ల జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ నల్లటి దుస్తులు, టోపీ ధరించి అవగాహన కల్పించారు.



నృత్యం చేస్తున్న విద్యార్థులు



జవాన్ల వేషధారణలో విద్యార్థుల ప్రదర్శన

సంక్షిప్త సమాచారం

సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ అందజేత

అర్వపల్లి : కోడూరు గ్రామానికి చెందిన గంట వెంకన్న వైద్య ఖర్చుల కోసం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ. 5లక్షల సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీని శనివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి వెంకన్న కుటుంబీకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్‌ఎఫ్ అండగా ఉంటుందని చెప్పారు. గ్రామంలో ఏ ఒక్కరికి ఆపద వచ్చినా తన వంతు సాయం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం..

సూర్యాపేట : ఒంటరి మహిళలైన టైలర్స్‌కు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తనవంతు సహాయం చేస్తున్నట్లు మాజీ కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్ తెలిపారు. శనివారం పెద్దూరి లక్ష్మీప్రసన్నకు రూ. 5వేలు, మూర విజయకు రూ. 5వేలు, పాలోజు విజయకు రూ. 5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

పోరుబాట జయప్రదం చేయాలి

నూతనకల్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో తలపెట్టిన పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. శనివారం నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో నిర్వహించిన సీపీఎం కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ నెల 17, 18 తేదీల్లో తహసీల్దార్ కార్యాలయాల ఎదుట, 26న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, బొజ్జ శ్రీను, తొట్ల లింగయ్య, కూసు సైదులు, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, బొజ్జ విజయ్, భోనగిరి శ్రీకాంత్, చామ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

పెన్‌పహాడ్ : అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్‌ఐ గోపికృష్ణ తెలిపారు. అనాజిపురంలోని మూసీ నుంచి ఖీమారం మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తుండగా అనంతారం క్రాస్‌రోడ్డు వద్ద పట్టుకొని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలియజేశారు.